31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 29 నవంబర్ 2025
పేజీలు : 8

## మాజీ ఎంపీపీకి మంత్రి "అడ్లూరి" పరామర్శ



చురకలు విలేఖరి, పెగడపల్లి నవంబర్ 28 : మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోదరుడు జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తాటిపర్తి కరుణాకర్ రెడ్డిని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరామర్శించారు.కరుణాకర్ రెడ్డికి ఇటీవల బోన్ ఫ్యాక్చర్ కాగా హైదరాబాద్ ప్రయివేట్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకుని జగిత్యాలకు తిరిగి వచ్చారు.విషయం తెలుసుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జగిత్యాలలోని కరుణాకర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కరుణాకర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ%శీ%లో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి, బతికేపల్లి మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి, జగిత్యాల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి, ముంజ మధు, తదితరులున్నారు.

# రెండు రోజుల్లో పైకి, లేదంటే లోపలికి.!

- ఇది మన పోలీస్ వ్యవస్థ వర్కౌట్.!!
- మావోనేత దేవ్ జీ అరెస్టు పైన లేఖల వెల్లువ
- నెల రోజుల పాటు 50 మంది మావోయిస్టులు నిర్బంధం అసాధ్యం
- దేవ్ జీ అరెస్టు అంతా ఉత్తదేనని గతంలోనూ అధికారుల వెల్లడి



Communist Party Of India (Maoist)
North Coordination Committee (NCC)
Press Release
Date: 22 Nov, 2025.

Appeal to Al-Jazeera, DW, Guardian, Mehdi Hasan, The wire, scroll, Bastar Talkies, Newslaundary, Indian Express, The Hindu, EPW, Ravish Kumar, Caravan, Redmike, Mandeep Punia (Gaon Savera), Punya parsoon Vajpayi, Kashmir Times, Rising Kashmir, Rozana Spokesperson, Haribhumi Haryana, Voice of East Punjab, Chadti Kala Times etc........

Our party CPI(Maoist) is facing a severe set back and so is the indian masses. The indian masses are facing severe setback in their daily class struggle they die due to hunger or ruling class made catastrophe like landslides and floods; they do not have proper medical facilities to survive a simple viral attack; they have to face daily humiliations due to caste, race, religion and sex; they are denied daily minimum wages and livelihood by the big landlords and big bourgeoisie of the country; the oppressed nationalities of the country like Manipur, Kashmir, Punjab etc.. are constantly longing for freedom or autonomy against the despotic expansionist nature of the indian state. And all these conditions exist because our beloved motherland i.e. India as a country too is in crisis for she is the chief target of Imperialism and the Indian state which is in-fact a comprador to the imperialist forces is anti-national to its core.

भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
COMMUNIST PARTY OF INDIA (MAOIST)

చురకలు ప్రత్యేక ప్రతినిధి పోలీసుల పనితీరును అంచనా వేయలేని పరిస్థితి పై మీడియాకు మావోయిస్టు పార్టీ పేరిట వస్తున్న లేఖ ల పరంపర కొనసాగుతోంది.పోలీస్ శాఖలో ఇప్పటి వరకూ జరిగిన సంఘటనలు ఎన్కౌంటర్లో అన్ని పట్టు బడిన నక్స లైట్లు తెల్లవారు ఝూమున ఆరు గంటల నుంచి మధ్యాహ్నం వరకూ కథ ఐపోతున్నది.ఒకవేళ పోలీసులకు నగరాల్లో చిక్కితే ప్రయాణ సమయం బట్టి ఏ రాత్రి సమయంలోనైనా కథ క్లోస్ చేసిన సంఘటనలు అనేకం. అయితే రౌడీలు,పేరుమోసిన దొంగలను స్పాట్ లో విచారణ చేస్తున్న సమయంలో ఖతం చేస్తారు..ఎన్కౌంటర్లలో అన్ని రకాల ఇవే ఉన్నాయి కానీ,వీటికి భిన్నంగా నెలరోజుల క్రితం తిరుపతి సహా 50 మంది తమవాళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని వికల్ప్ తెలిపారు.అసలు వికల్ప్ అనే పేరుతో కొనసాగే ఇలాంటి వారు ఒకరు ఎన్కౌంటర్లో మరణించారు.మరొకరు లొంగిపోయారు కదా.మళ్లీ ఆ తర్వాత వస్తున్న లేఖలు ఎక్కడివి అనే దానిపై స్పష్టత లేదు.అంతా గందరగోళం నెలకొన్నది.సాధారణంగా ఎవరైనా పట్టుబడితే రెండురోజుల్లో ఖతం చేస్తారు.లీక్ అయితే మూడు రోజుల తర్వాత రిమాండుకు పంపిన అధికారులకు కూడా ఇలాంటి లేఖలు చిరాకు తెప్పిస్తున్నాయి. తిరుపతి ఏదేవ్ జి సహా ఎవరు కూడా తమవద్ద లేరని అటు ఏపీ ఇటు తెలంగాణ పోలీసులు చెబుతున్నారు.ఐనా తిరిగి గురువారం రాత్రి మళ్లీ వికల్ప్ పేరిట వచ్చిన లేఖతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కలకలం రేపుతోంది.తిరుపతి విషయంలో జరుగుతున్న




పరిణామాలను పరిశీలిస్తే అసలు తిరుపతి మావోయిస్ట్ పార్టీకి కాంటాక్ట్ తెగిపోనట్టు కనిపిస్తోంది.

**మల్లా రాజిరెడ్డి పై ఇదేం అరాచకం.!!**

-మావోయిస్టు టాప్ మోస్ట్ వాంటెడ్ మల్లా రాజిరెడ్డి పేరు మీద ఉన్న ప్రచారం అంతా అయోమయం

2లో



## ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేల లోపు నగదుకు మాత్రమే అనుమతి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 : ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు వంటి వాటిని తనిఖీ చేసి పట్టుకోవడానికి ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి 3ఎస్.ఎస్.టి, 20 ఎఫ్.ఎస్.టి టీంలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలకు రూ. 50వేలలోపు నగదు మాత్రమే అనుమతి ఉందని,50 వేలకు పైబడి ఉన్న నగదుకు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి,ఏమి చేయకూడదు.స్పెషల్ టీమ్ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రత్యేక బృందాల్లో తప్పనిసరిగా మెజిస్ట్రేట్ స్థాయి అధికారి ఒకరు, నలుగురు పోలీసు సిబ్బంది,అవసరమైతే కెమెరామెన్, వెబ్క్యామ్ సామాగ్రి, ప్రత్యేక వాహనం ఉంటాయన్నారు. ఎన్నికల అధికారులు, పోలీసులకు వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉంటుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టి సారించాలని సూచించారు. తమ గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలు, బూత్లు, ఎన్నికల

2లో

## లోకమాత చల్లని చూపు ప్రజలపై ఉండాలి

- ప్రభుత్వం హామీలు నెరవేర్చే శక్తిని ఇవ్వాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 : ముల్లోకాలను ఏలే దయగల తల్లీ చల్లని చూపు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ఆ తల్లీ దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాని పేటలో గల లోకమాత పోచమ్మ. ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలకగా, వేదంపండితులు వేద మంత్రోచ్చరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మంత్రికి ఆశీర్వచనం అందజేశారు.ఆలయం సందర్శనకు వచ్చిన మంత్రితో పాటు,ఇతర అతిథులను ఆలయం కమిటీ పక్షాన శాలువాలతో సత్కరించారు.పూజల అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే తల్లీ లోకమాత పోచమ్మతల్లీ అని,ఆ తల్లిని దర్శించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.గతంలో తాను డిసిసి అధ్యక్షునిగా ఎన్నిక అయ్యాక ఒకసారి, ధర్మపురి లక్ష్మినర్సింహాస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఒకసారి,విప్ హోదాతో పాటు ప్రస్తుతం మంత్రి హోదాలో సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు లక్ష్మణ్ కుమార్ తెలిపారు.జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలు,

2లో

# బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామాల్లో అవగాహన

**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 28 :** మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలంలోని రా పెల్లి సందిపల్లి గ్రామాలలో బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి పడాల సురేష్, జాన్సన్ బాల్యవివాహాల నిరోధక చట్టం-2006, పోక్సో చట్టం- 2012, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిరోధక చట్టం-2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి, 21 సంవత్సరాల లోపు అబ్బాయికి వివాహం జరిపితే అది చట్టరీత్యా నేరం అని తెలిపారు. బాల్యవివాహాల వల్ల పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు తీవ్ర సమస్యలు ఏర్పడుతాయని, అత్యవసర సహాయం కోసం చైల్డ్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ 100 సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, అనవసర ప్రలోభాలకు లోనుకాకుండా క్రమశిక్షణతో జీవించి తమ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రేరేపించారు.
బాల్యవివాహాలు లేని భారత దేశం కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, గ్రామ కార్యదర్శులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



# నీటి వనరుల గణనపై క్షేత్రస్థాయి శిక్షణ

**చురకలు విలేఖరి,ధర్మపురి, నవంబర్, 28 :** ధర్మపురి మరియు బీర్పూర్ మండలంలో ఉన్న చిన్న నీటి వనరుల లెక్కను పగడ్బందీగా శాస్త్రీయంగా చేపట్టాలని సిపిఓ సత్యం పేర్కొన్నారు రైతు వేదికలో శుక్రవారం రోజున చిన్న నీటి వనరుల గణనపై అన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం ధర్మపురి రైతు వేదికలో కార్యక్రమం నిర్వహించి చెప్పడం జరిగింది చెరువు లు కుంటలు వాగులు లిఫ్ట్ ఇరిగేషన్ నీటి నిల్వ ప్రాంతాలు బోర్వెల్స్ కు సంబంధించిన జల వనరుల సహా ప్రతి నీటి వనరులకు సంబంధించిన సమగ్రంగా వివరాలు సేకరించాలని సూచించారు 2000 హెక్టార్ల లోపు భూమికి సాగునీరు అందించే చెరువుల నుంచి చిన్న ఓపెన్ భావి వరకు అన్నింటి వివరాలను సర్వే సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి నమోదు చేయాలని సూచించారు ప్రతి నీటి వనరుల వద్దకు వెళ్లి ఫోటో తీయాల్సి ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యం, తహసీల్దార్ శ్రీనివాస్, తహసీల్దార్ సుజాత,డివైఎస్ఓ రామకృష్ణ, ఎంపీఎస్ ఓ అశ్విని,బీర్పూర్ గిర్ధవర్లు రాహుల్, శ్రీనివాస్, జీపీలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు ఉద్యోగాన్ని వదిలి సర్పంచ్ బరిలో

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 28 :** ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అనస్థీషియా టెక్నీషియన్ కాంట్రాక్టు ఉద్యోగాన్ని వదిలి రాయికల్ మండలం దావన్ పల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామానికి చెందిన బాణోత్ తిరుపతి సర్పంచిగా బరిలో నిలుస్తున్నారు.గ్రామ అభివృద్ధి కోసం పోటీ చేసే ఆలోచనతో ఓ ఉద్యోగాన్ని వదులుకున్నట్లు ఆయన తెలిపారు.



## శ్రీశ్రీశ్రీ పర్వతాల మల్లన్నను దర్శించుకున్న మొహమ్మద్ బషీర్



**చురకలు విలేకరి ఎండపల్లి నవంబర్ 28 :** ఎండపెల్లి మండలంలోని శ్రీ శ్రీ శ్రీ పర్వతాల మల్లన్న దేవస్థానంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా ముందుంటానని తెలిపారు. ప్రాంత ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థించిన బషీర్‌కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమం లో పొట్లపల్లి సత్యనారాయణ రావు,తోడేటి బాల్లింగ్ గౌడ్,మంతెన నర్సయ్య,మంతెన లక్ష్మణ్,భూసరపు అశోక్ గౌడ్,దేవి రవీందర్,దేవి అనిల్,తీపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, కనుకుట్ల రఘు,ప్రశాంత్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల అవగాహన



**చురకలు, విలేఖరి,వెల్గటూర్ నవంబర్ 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో ఎన్నికల పట్ల అవగాహన పెంపొందించేదుకు శుక్రవారం విద్యార్థులతోఎన్నికల నిర్వాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్నికల నిర్వాహనకు అద్ధంపట్టేలా ఈ కార్యక్రమం జరిగింది.అబ్బాయిల నుండి నలుగురు విద్యార్థులు పోటీ చేయగా పి.అక్షితు కుమార్, విద్యార్థినిల నుండి 8 మంది పోటీ చేయగా ఎ,వర్షితవిజయం సాధించగా ఇరువురికి రిటర్నింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహించిన మమత విజయం సాధించిన విద్యార్థులకు హెడ్‌బాయ్,హెడ్‌గర్ల్‌గా ప్రకటిస్తూ పుష్పగుచ్చం అందించి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఎన్నికల పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గత రెండేళ్లుగా ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ. జ్యోతి, రాజేష్,సమత,వనజ, ఆండాళ్,రజిత, కళ్యాణి,సంధ్య,మల్లీశ్వరి,రజిత, అంజలి, మంజు భార్గవి,నవ్య,అనూష, సాహితి, శిరీష, కార్తిక, స్వప్న, సువర్ణ, శిరీష, మానస ,అనిత,విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్ల సాధారణ సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం మున్నూరు కాపు సంఘ కమ్యూనిటీ భవనంలో మండల అంగన్వాడీ టిచర్ల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సెక్టర్ సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్ శోభరాణి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ప్రతిరోజు కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఉదయం 9 గంటలకు కేంద్రానికి పంపించాలని,ప్రతి నెల పిల్లల బరువులు తీయించుకోవాలని, బాలామృతం తప్పనిసరి పిల్లలకు రోజుకు 100 గ్రాముల చొప్పున తినిపించాలని, అప్పుడే పిల్లల ఎదుగుదల బాగుంటుందని,పిల్లలకు చల్లటి వాతావరణంలో ఉంచుతూ బయట తిను బండారాలు ఏవి పెట్టరాదని, చల్లటి పానీయాలు ముఖ్యంగా కూల్ డ్రింక్స్ తాగించవద్దని వివరించారు. సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండలని సుచించారు.ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ టిచర్ లు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమలకు పాదయాత్ర చేసిన గంగాధర్‌కు సన్మాణం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బ గ్రామనికీ చెందిన తాజా మాజీ సర్పంచ్ లింగపెల్లి గంగాధర్ మెట్‌పల్లి అయ్యప్ప స్వామి అలయం లో మాలదారణ చేసుకుని 41 రోజలు శబరిమలకు పాదయాత్ర చేసి ఇంటికి రాగ శుక్రవారం డబ్బ గ్రామంలో గంగాధర్ దంపతులను శాలువ పులామాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో రాడె రాజారెడ్డి,తోకల దేవి,బూస రమేష్,బైన నడిపి మల్లయ్య, ఎలుక అశోక్ గౌడ్,జానా శంకర్,గొర్రె రాజేష్,జరుపుల శోభన్ అయ్యప్ప స్వాములు,మల్లన్న స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## కోటేశుని హుండీ ఆదాయం 2 లక్షల 73 వేల 695



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయ హుండీ శుక్రవారం లెక్కింపగా రూ,2,73,695 నగదు వచ్చినట్లు ఆలయ ఈ ఓ కాంతారెడ్డి తెలిపారు. కార్తీకమాసంలో గోదావరి పుణ్యస్నానాల తోపాటు ఆలయానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో రావడంతో హుండీ లెక్కింపు చేపట్టినట్లు, కోటేశ్వరస్వామి ఆలయంతో పాటు గోదావరి పుణ్యస్నానాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరగడం తో రాబోయే రోజుల్లో హుండీ ఆదాయం పెంచేందుకు, భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అన్నిరకాల సౌకర్యాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో దేవాదాయ ఇన్స్పెక్టర్ రాజ మౌళి, ఈవో కాంతరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్,ధర్మకర్తలు ధర్మకర్తలు గుమ్ముల వెంకటేష్,బుద్దెరవి,దేవి లావణ్య అర్చకులునాగరాజుశర్మ,సంజీవ్ శర్మ,అన్వేష్ శర్మ,వెల్గటూర్ సేవా బృందం,పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**-ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.సత్యప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్వోలకు,ఏఆర్వోలకు ఫేజ్ -2శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని,దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాల న్నారు.నామినేషన్ల స్వీకరణ,పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం,గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీ గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల్లో పోటీచేయే అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు,గోడ పత్రాలు,ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవా లంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు.గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8,వార్డు సభ్యులకు 6కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు అయితే తమకు తెలియజేయాలన్నారు.అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని, లేనిచో అట్టి నామినేషన్‌ను తిరస్కరిం చాలని సూచించారు.ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణలో పూర్తి స్థాయిలో విచారించి తెలుసు కోవాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజే యాలని సూచించారు.ఎన్నికలకు సంబంధించిన నామినేసన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వోల వద్ద పొందవచ్చని తెలిపారు.జిరాక్స్ కాపీ లు వాడవద్దని,వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్‌గా ఉండాలని,సర్పంచ్‌గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లిం చాలని.ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజు గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసుధన్,జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్,ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్,మదన్ మోహన్, రేవంత్, జిల్లా నోడల్ అధికారులు,జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 28 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ ఎన్నికలు శుక్రవారం స్థానిక ఎన్వైచ్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర శాఖ కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని చొరవ చూపాలని కోరారు. అనంతరం మండల శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిపారు. అధ్యక్షులుగా బోరపు రెడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మాదంపల్లి రాజేష్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా బండి ప్రవీణ్, బక్క శెట్టి రవీందర్, కోశాధికారిగా గడిపెల్లి కిరణ్, కార్యదర్శులుగా కాశెట్టి వెంకటరమణ, ఎస్.కన్నం నాయుడు, సంయుక్త కార్యదర్శిగా బుగ్గారపు హరీష్, సహాయ కార్యదర్శులుగా సంద వెంకటేష్ , ఎస్ రమేష్, చల్ల కృష్ణ, బి మల్లేష్, బి రాజయ్య, మహిళా బాధ్యులుగా ఇందారపు రమాదేవి, రొట్టె సరిత, కాశెట్టి శారద, గడిపెల్లి అనూష, టి.రేవతి, జి భాగ్యలక్ష్మి, ఏం. మమత లను ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా బండి మహేష్ కాశెట్టి రమేష్, శీలం రాజేష్ కనపర్తి సంతోష్ కాశెట్టి శ్రీనివాస్ గొల్లపల్లి రాజేశ్వర్, గుండ రమేష్, ఎస్. విష్ణు, శ్రావణ్ తదితరులను ఎన్నుకున్నారు.

# టిఎన్జీఓ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, నవంబర్ 28 :** మెట్‌పల్లి ఈరోజు టీఎన్జీవో మెటుపల్లి యూనిట్ శాఖ ఉద్యోగుల కార్యవర్గ సమావే శము మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం మెట్టుపల్లి యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ స్వామి మరియు కార్యదర్శి హరిప్రసాద్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి లు అతిథులు గా పాల్గొని ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు, పెండింగ్ బిల్లులు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వంటి వివిధ అంశాలపై చర్చించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేని గార్ల ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు సంఘం ముందుకెళుతుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు టిఎన్జీఓ సంఘం అండగా ఉంటుందని అన్నారు. తదుపరి ఉద్యోగులు టిఎన్జీఓ సంఘం సభ్యత్వం స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ జిల్లా సహాధ్యక్షులు ఎండి. మహమూద్, కోశాధికారి సాహెద్ బాబు,సంయుక్త కార్యదర్శి రాజేశం, టీజీవో ఉపాధ్యక్షులు విజేందర్,నాయకులు మోహన్,నరసయ్య,రమేష్,గంగాధర్, అభినయ్, మని చందన,రజిత, వెంకటేష్, సత్యనారాయణ,శరత్,గంగారాం,దేవరావు, భూమేష్, నాగార్జున, నీరజ్, విష్ణు, రంజిత్, మహేష్, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్‌లో జోరుగా నామినేషన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 28 :** కమాన్‌పూర్ మండలంలో శు క్రవారం జోరుగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.మండలం లోని తొమ్మిది గ్రామ పంచాయతీ లో వార్డు సభ్యులతో పాటు సర్పంచులు పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. కమాన్ పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి నల్లవెల్లి శంకర్, పొన్నం రాజేశ్వరి, మహమ్మద్ యూసుఫ్ అలాగే గుండారంకు గుండారం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పిడుగు శంకర్, గుర్రాల చంద్రమౌళి, జంగిలిపోచాలు, గాదే ఓదేలు, జూలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బొల్లెపల్లి లక్ష్మీ శంకర్ గౌడ్, పేరా పల్లికి వేముల వెంకటేశం, ఎరుకల వినోద, తొగరి అన్నపూర్ణ, రొంపిగుంట సర్పంచ్ పదవికి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పెంచగల పేటకు అన్నవేన శ్యామల ఇరువురాళ్ల శంకరమ్మ, గొల్లపల్లి కు అరకటి అంజి, తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. అలాగే ఈ నామినేషన్ కేంద్రాలను జిల్లా కేంద్రాలను జిల్లా పరిషత్ సీఈవో నరేందర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన ఎంపీడీవో సాదినేని ప్రియాంకకు పలు సూచనలు చేశారు. వెంట వెంట ఆన్లైన్ చేయాలని నామినేషన్లను ముగ్గురిని మించి నామినేషన్ వేసే చోట ఉంచకూడదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యం లో భారీ బంధ వాసులు నిర్వహించారు.

# క్లస్టర్ కేంద్రాల పరిశీలన తహసీల్దార్, ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గ్రామ పంచాయతీ ఎన్నికల క్లస్టర్ తిమ్మపుర్, ఇబ్రహింపట్నం,వర్షకోండ, వేములకుర్తి గ్రామలలో ఉన్న గ్రామపంచాయతీ ఎన్నికల క్లస్టర్‌లను శుక్రవారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ గణేష్‌లు పరిశీలించారు.పకబ్బందిగా విదులు నిర్వహించి ఎన్నికల నియమావలిని అనుసరించాలని సిబ్బందికీ సుచించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీటి వనరులు,జలాశయాల గణనపై ఎన్యుమరేటర్లకు శిక్షణ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో 7వ, చిన్న తరహా నీటి వనరులు,2వ,జలాశయా ల గణన కార్యక్రమంలో భాగంగా మైనర్ ఇరిగేషన్ ఘణనఇంచార్జ్ అధికారి,తహసీల్దార్ రాంపెల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఎన్యూమరే టర్లకు శుక్రవారం క్షేత్ర స్థాయి శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువులు, బావులు,ఇతర నీటి వనరులను ప్రత్యక్షంగా సందర్శించి మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతి లో గణన చేసి నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఓ సత్యం డివైఎస్ఓ రామకృష్ణ,ఎంపిఎస్ ఓ శిరీష, మండల ఆర్ ఐ,లు రాజేశ్వరి,రాంరెడ్డీ,గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

# ఎండి ఫిజీషియన్ ఉద్యోగం సాధించిన రాయికల్ యువకుడు



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 28:** రాయికల్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పిప్పోజి మహేంద్ర బాబు కుమారుడు డాక్టర్ లోకేష్ చంద్ర సిరిసిల్ల ప్రభుత్వాసుపత్రిలో ఎండి ఫిజీషియన్ గా ఉద్యోగం సాధించారు. ఎంబిబిఎస్, పీజీలో మెరుగైన ర్యాంకు సాధించి మెడికల్ కళాశాలలో ఉచిత విద్యను అభ్యసించి పలువురి యువతకు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ పిప్పోజి లోకేష్ చంద్ర ను రాయికల్ పట్టణ విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు అభినందించారు.

# ఆర్థిక సాయం అందించిన మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 28 :** జగిత్యాల పట్టణానికి చెందిన పాత్రికేయుడు షఫీఉద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన వంతుగా రూ.50వేల ఆర్థిక సాయాన్ని జగిత్యాల ప్రెస్ క్లబ్ యూనియన్ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఇటీవలే రిపోర్టర్ షఫీ చికిత్స పొందుతున్న హస్పిటల్ ను సందర్శించి షఫీ ఆరోగ్యం గురించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు.

# ఓట్ల కోసం మేడిగడ్డ, ఇసుక దందా కోసం తనుగుల కూల్చేశారు

**-రేవంత్ రెడ్డికే భయపడలేదు.. మీరెంత?**
**-బెదిరింపు ఫోన్ కాల్స్‌కు భయపడేది లేదు.. త్వరలో డిజిపికి ఫిర్యాదు**
**-చెక్ డ్యామ్ పై సీబీఐ విచారణకు "బండి" ఆదేశించాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**-విచారణ చేయాలంటూ.. కలెక్టర్‌ను కలిసిన బి ఆర్ ఎస్ నేతలు**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం తనుగుల చెక్ డ్యామ్ కూల్చివేత ముమ్మాటికీ కాంగ్రెస్ కుట్రేనని,దీనిపై విచారణ చేయాల్సిందేనని,రైతులకు న్యాయం జరగాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేసారు.చెక్ డ్యామ్ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ..శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో బి ఆర్ ఎస్ నేతలు కలెక్టర్ పమేలా సత్పతి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందులో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జి వి ఆర్ తదితరులు ఉన్నారు. అనంతరం కౌశిక్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.. నాడు ఓట్ల కోసం అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాళేశ్వరం మేడిగడ్డను, ప్రస్తుతం ఇసుక దందా కోసం తనుగుల మానేరు చెక్ డ్యామ్ ను పేల్చేశారని ఆరోపించారు. "తనది పొలిటికల్ ఆరోపణ కానేకాదు.. స్వయంగా ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ రవి కుమార్ పోలీసులకు చేసిన ఫిర్యాదు చేసార"ని వెల్లడించారు. చెక్ డ్యామ్ పేల్చివేత విషయమై ఇప్పటి వరకు అధికారులు,ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు.రైతులకు కష్టకాలంలో అండగా ఉండాలని కేసీఆర్ నేర్పించారని, కేసీఆర్ రైతులకు సాగు నీరు అందాలని,భూగర్భ జలాలు పెరగాలని, పంట దిగుబడి పెరగాలని, రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని వందలాది చెక్ డ్యాములు నిర్మించారని, కేసీఆర్ నిర్మిస్తే..కాంగ్రెస్ నేతలు కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. "గతంలో పెద్దపల్లి నియోజకవర్గంలో హుస్సేమియా వాగుపై కొందరు దుండగులు చెక్ డ్యామ్ పేల్చివేతకు ప్రయత్నం చేయగా రైతులు పట్టుకుని పిటిషన్ ఇస్తే ఎప్పటి కేసు చేయలేదు.. ఎఫ్ ఐ ఆర్ కాలేదు..ఎలాంటి విచారణ చేయలేదు..చర్యలు తీసుకోలేదు..ఆనాడే ఆ ఘటనపై చర్యలు తీసుకుని ఉంటె.. తనుగులలో చెక్ డ్యామ్ పేల్చివేత పునరావృతం కాకపోయేది"అని కౌశిక్ స్పష్టం చేసారు ."చెక్ డ్యామ్‌పై తనకు వచ్చిన వీడియో ను కాంగ్రెస్ వాళ్ళే పంపించారని,పూసలు..వైర్లు.. ధ్వంస మైన దృశ్యాలు చెక్‌డ్యామ్ వద్ద స్పష్టంగా కనిపిస్తున్నాయి.అయినప్పటికీ.. ఎందుకు విచారణ చేయడం లేదు?" అని అయన ప్రశ్నించారు.

**పెద్దపల్లి ఎమ్మెల్యేపై కౌశిక్ ఫైర్!!**

"మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్ లతో పాటు బి ఆర్ ఎస్ నాయకులం సైట్ మీదికి వెళ్ళాం.. ప్రెస్ మీట్లో దాన్ని ఇసుక దందా కోసం పేల్చేశారని, దీని వెనుక కాంగ్రెస్ నేతల హస్తం ఉందని చెప్పాము.. మొదట నేను పెద్దపల్లి ఎమ్మెల్యేకు సవాల్ చేయలేదు..తదుపరి రోజు "పేల్చివేసినట్లు నిరూపణ అయితే.. నేను రాజకీయాల నుండి తప్పుకుంటా" అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావే స్వయంగా సవాల్ చేసారు. "అయన సవాల్ ను మా పార్టీ పక్షాన స్వీకరించాం.నిరూపించాం.. జిలెటిన్ స్టిక్స్ కనబడుతున్న వీడియో ఆధారాలతో సహా బయటపెట్టాం.. రాజీనామా చేస్తారా? అని అడిగాను.. ఇందులో తప్పేముంది" అని కౌశిక్ ప్రశ్నించారు. సి ఎం రేవంత్ రెడ్డి ఎలాగైతే ఆరు గ్యారెంట్లపై మాట తప్పారో..ఆ విధంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట తప్పొద్దు..పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న..మంచోడే.. ఆయనపై గౌరవం ఉంది.గౌరవం పోయేలా చేసుకోవద్దు.. అని అయన అన్నారు. "తాను సవాల్ స్వీకరించాననే.. ఉద్దేశంతో వందలాది మందితో ఫోన్లు నాకు చేయిస్తున్నారు.. బెదిరిస్తున్నారు.. నిన్ను ఎవరు సవాల్ విసరమన్నారు? తాను స్పందించి ఆధారాలు బయట పెట్టిన తర్వాత.. ఇప్పుడు తనకు జవాబు దొరకడం లేదు.కొందరు బ్రోకర్లతో ఫోన్లు చేయించి బెదిరిస్తున్నావు.ఇది మంచిపద్ధతి కాదు.. నేను రేవంత్ రెడ్డికే భయపడలేదు.. మీకు భయపడతానా? ఇలాంటి చిల్లర పనులు బంద్ చేయండి.. అని కౌశిక్ సున్నితంగా హెచ్చరించారు. "నేను బాధ్యత కలిగిన ఎమ్మెల్యేను... నీకు అరవై ఏళ్ళుంటాయి.. నీకే అంత ఉంటే.. నేను 40 ఎళ్లా యువకుడిని నాకెంత ఆవేశం ఉండాలి? హుందాగా రాజకీయాలు చేయి అని కౌశిక్ హితవు పలికారు.బారాబర్ రైతుల కోసం నిలబడతాం..కొట్లాడతాం.. భయపడేది లేదు..తస్మాత్ జాగ్రత్త.. అంటూ కౌశిక్ హెచ్చరించారు. మీరు చిల్లర పనులు చేస్తే. నేను చేయాల్సి వస్తుంది.. మా పార్టీ శ్రేణులతో వేలాది కాల్స్ నేను కూడా చేయించగలను ..60 లక్షల మంది కార్యకర్తలు మా పార్టీకి ఉన్నారు. నాకు వచ్చే కాల్స్ పై డిజిపికి ఫిర్యాదు చేస్తా అని కౌశిక్ స్పష్టం చేసారు.

**రైతాంగం పక్షాన అడుగుతున్నా..**

తాను వ్యక్తిగతంగా విమర్శించడం లేదు..రైతుల పక్షాన చెక్‌డ్యామ్ బ్లాస్టింగ్ పై మాట్లాడుతున్నా..అని కౌశిక్ అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గం రైతులు కూడా..తనుగుల చెక్ డ్యామ్ కిందికి వస్తారు.. నీకు చెక్ డ్యామ్ కూల్చివేతపై అంతే బాధ్యత ఉంటుంది. నీకు చేతనైతే..చెక్ డ్యామ్ పేల్చివేతపై విచారణ చేయించు..అది పేలుడు కాకపోతే..నాణ్యత లోపం అయితే.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సంబంధించిన రాఘవ కంస్ట్రక్షన్స్ ను బ్లాక్ లిస్టులో పెట్టించు..అయన కంపెనీ రాష్ట్రంలో వందల కోట్ల రూపాయల పనులు చేస్తోంది.ఆ పనులు నిలిపివేయాలి.ఆ పనులపై విచారణ చేయాలి.అని కౌశిక్ డిమాండ్ చేసారు. దిగువ మానేరు డ్యామ్ 16 గేట్లు తెరిచినప్పకి.. 100 క్యూసెక్కుల వరద వదిలిపెట్టినా.. చెక్ డ్యామ్ కు ఏమి కాలేదు..రాత్రికిరాత్రి ఎలా కూలిపోతుంది.. తనుగుల చెక్ డ్యామ్ పనులు పూర్తయిన తర్వాత ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం..చెక్ డ్యామ్ బాగుందంటూ..విజిలెన్స్ రిపోర్ట్ ఇచ్చింది..అని అయన వివరించారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది అన్నారు.

**కేంద్ర మంత్రి గారు.. సిబిఐ విచారణ చేయించండి**

కేంద్ర మంత్రి,ఎంపీ బండి సంజయ్ గారూ... తనుగుల రైతులు ఓట్లేస్తేనే మీరు ఎంపీ అయ్యారు. మీకు బాధ్యత లేదా..సిబిఐతో తనుగుల చెక్ డ్యామ్ పై ఎంక్వయిరీ చేయించాలి అని కౌశిక్ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా కరీంనగర్ బి ఆర్ ఎస్ నేతలు చల్లా హరిశంకర్, ఎడ్ల అశోక్ తదితరులు కౌశిక్ వెంట ఉన్నారు.

# వార్షికోత్సవానికి అయ్యప్ప ఆలయం ముస్తాబు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా పేరెన్నిక గని, వైవిధ్యములైన ఆలయాలకు నిలయమైన గోదావరీ తీరస్థ ధర్మపురి పుణ్య క్షేత్రంలో జాతీయ రహదారికి పక్కన శ్రీమతి భీమనాతి మంగ, అశోక్ దంపతులు దాతలుగా, ధారా దత్తం గావించిన స్థలంలో అయ్యప్ప భక్తుల సంకల్ప బలంతో, 2007 సంవత్సరం నవంబర్ మాసంలో నూత నంగా రూపు దిద్దుకున్న అయ్యప్ప స్వామి ఆలయంలో, అయ్యప్ప స్వామి సహిత శ్రీగణపతి, శ్రీసుబ్ర హ్మణ్య స్వామి, మాలికా పురోత్తమ మాంజామాత ప్రతిష్ఠా కార్యక్రమాలు జరిగిన క్రమంలో వార్షికోత్సవ



వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు గావిస్తున్నారు. నవంబర్ 29వ తేదీ 19వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అయ్యప్ప సేవా సమితి వలసిన ఏర్పాట్లు చేయడంలో తనమునక లైంది. ఈసందర్భంగా పెండ్యాల బాల కృష్ణ శర్మ గురుస్వాముల ఆధ్వర్యంలో, శని వారం ఉదయం 7గంటలకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్దనుండి గోదావరి నది వరకు ఊరే గింపు, గోదావరిలో అయ్యప్పకు ఆరట్టు ఉత్సవం, తిరిగి గోదావరి నుండి అయ్యప్ప ఆలయం వరకు శోభాయాత్ర, 9.30 గంటలకు మూల విరాట్టుకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం, 11గంటలకు పడిపూజ, ఒంటి గంటకు అన్నదానం, రాత్రి 7గంటలకు సాయం కాల పూజ, 8గంటలకు హారతి, అనంతరం భజన, పవళింపు సేవ ఆదిగా కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. అయ్యప్ప స్వాములు, భక్తులు, గ్రామ ప్రముఖులు కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని భీమనాతి అశోక్ దంపతులు నిర్వాహ కులుగా విజ్ఞప్తి చేశారు. శబరిమలకు వెళ్ళుటకు వీలుకాని దీక్షాపరులు, అయ్యప్ప ఆలయంలో పద్దెనిమిది మెట్లు అధిరోహించి, దీక్షా విరమణలు చేసుకునే వీలుందని నవంబర్ 29వ తేదీ నుండి నిత్య అన్నదాన కార్య క్రమం అయ్యప్ప దీక్షాపరులకు నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు భీమనాతి మంగ అశోక్ వివరించారు.

## పోలింగ్ సిబ్బంది

# మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దీన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లెల్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 28 :** గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు,మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళు న్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

# ఆర్ఓ కేంద్రాలు,ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పలు ఆర్ఓ కేంద్రాలు, ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ జిల్లా సాధారణ పరిశీలకులు రవి కుమార్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి, వట్టిమల్ల ఆర్ఓ కేంద్రాలు, ఫాజుల్ నగర్ ఎస్ఎస్ టీ, రుద్రంగి ఆర్ఓ, ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఆయా ఆర్ ఓ కేంద్రాల్లో నామినేషన్లు, హెల్ప్ డెస్క్ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు.ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్ ల్లో రికార్డ్స్ తనిఖీ చేశారు.కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి,ఎంపీడీఓలు నటరాజ్,శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.

# హుజురాబాద్‌లో "కౌశిక్" దిష్టిబొమ్మ దహనం

**-సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 28 :** హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద సీఎం రేవంత్ రెడ్డి పై స్థాయిని మరచి వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ.. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ సి ఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా చెక్కులు ఇస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి ని విమర్శిస్తున్న కౌశిక్ రెడ్డికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ తడాఖా ఏమిటో చూపిస్తామని అన్నారు. ఇప్పటికైనా అనవసర విమర్శలు మానుకొని హుజూరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఓట్లు వేయకపోతే చనిపోతామంటూ సెంటిమెంట్ డైలాగులు కొట్టి, గెలిచిన తరువాత రూపాయి నిధులు తీసుకురాకపోగా హుజూరాబాద్ పరువు తీస్తున్నాడని అన్నారు. ఇకపై కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ బాపూలే జీవితం అందరికీ ఆదర్శం

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 28 :** సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహెూన్నతమైన వ్యక్తి మహాత్మా జ్యోతిరావుబా పూలే అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని సివిల్ హాస్పిటల్ చౌరస్తాలో పూలే 136 వ వర్ధంతి సందర్భంగా ప్రణవ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని,అది అందరి హక్కు అని,అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని,ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గం లోనీ ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు.ఇటీవల రూ. 15కోట్ల అభివృద్ధి నిధుల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలో కోటి ముప్పై



లక్షలతో 4 ప్రధాన చౌరస్తాలను అభి వృద్ధి చేస్తున్నామని,ఇందులో ఒక చౌరస్తాకు జ్యోతిబాపూలే పేరు పెడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మానేరు వాగులో తల్లి,కొడుకు దూకి బలవన్మరణం

**-తల్లి కోసం తనయుడి మృతి**

**-తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విషాదం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంల్లపల్లి మండల కేంద్రానికి చెందిన తల్లీ మంచికట్ల లలిత కొడుకు అభిలాష్ మానేరు వాగులో గురువారం దూకి భలవన్మరణం చెందారు.దీంతో తంగళ్ళపల్లిలో విషాదం చోటు చేసుకుంది.తల్లి లలిత కనిపించకపోవడంతో తంగళ్ళపల్లి





పోలీసులకు వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు మేరకు గురువారం నుండి గాలింపు చర్యలు చేపట్టారు అయినా ఆచూకీ లభించలేదు,దీంతో ఎస్డిఆర్ఎఫ్ బృందం,17వ బెటాలియన్ పోలీసులు మృతదేహల కోసం మానేరు వాగులో గాలింపు చర్యలు చేపట్టగా మొదట తల్లి లలిత మృతదేహం లభ్యమైంది. అనంతరం కొడుకు ఆచూకీ కోసం విస్తృతంగా గజ ఈతగాళ్లు గాలించగా కొడుకు అభిలాష్ మృతదేహం కూడా లభ్యమైనది.సిరిసిల్ల సర్దాపూర్ 17 వ బెటాలియన్‌లో టీజీఎస్పి కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఉండేవాడుతల్లి మృతిని తట్టుకోలేక తనయుడు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది.వీరి ఆలిత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.తల్లి కొడుకుల మృతదేహాన్ని చూసిన వారి బంధు మిత్రులు గ్రామస్తులు శోకసముద్రమయ్యారు. దీంతో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో విషాదం అలుముకుంది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 28 :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వారి వర్ధంతిని పురస్కరించుకొని ప్రత్యేక స్మారక వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, యువత, సమాజ సేవకులు



పాల్గొన్నారు.సెంటినరీ కాలనీ ప్రధాన చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం సేవ చేసిన మహనీయుడు. ఆయన సూత్రాలు, భావాలు నేటికీ సమాజానికి మార్గదర్శకం అని తెలిపారు. ఈకార్యకంలో మాజీ జడ్పీటీసీ ,డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ మోలుమూరి శ్రీనివాస్, అసం తిరుపతి , ఓద్నాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు లక్ష రూపాయలు అందజేత




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నాగుల తిరుపతి అను అతను ప్యాసింజర్ ఆటోను గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని నాగుల తిరుపతి నడుపుతున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోగా తలకు బలమైన గాయాలై చనిపోగా,ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. గత సంవత్సరం శ్రీయుత గౌరవ SP గారు మండలంలోని అందరూ ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి 200/-రూపాయల ఇన్సూరెన్స్ చేయించగా,ఈ రోజున నాగుల తిరుపతి కుటుంబ సభ్యులకు 1,00,000/- రూపాయల చెక్కును ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్ గౌడ్ గారు,ఎస్సై కే.రాహుల్ రెడ్డి గారు అందజేసినారు. బాధిత కుటుంబ సభ్యులు పోలీస్ డిపార్ట్మెంట్‌కి కృతజ్ఞతలు తెలిపినారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సిఐ గారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్,హెల్మెట్,ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపినారు.

# చెకుముకి సైన్స్ సంబరాల్లో నామాపూర్ విద్యార్థుల ప్రతిభ



**చురకలు విలేఖరి,పెగడపల్లి,నవంబర్, 28 :** జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో పెగడపల్లి మండలం నామాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో ప్రతిభ కనబరిచారు అని చెకుముకి సైన్స్ సంబరాల జిల్లా కన్వీనర్ తులసి ఆగమయ్య తెలిపారు.శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో స్థానిక సంస్థల పాఠశాలల విభాగంలో పెగడపల్లి మండలంలోని నామాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలువగా, గురుకుల పాఠశాలల విభాగంలో కేజీబీవీ మల్యాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు బాసరములు, బి శ్రీనివాస్, వంశీకృష్ణ ,ఒజ్జా శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రేపే జిల్లా స్థాయి చదరంగ పోటీలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 28 :** పెద్దపల్లి పట్టణంలో ఈ నెల 30న ఆదివారం జిల్లా చదరంగ సమాఖ్య, మంతెన సత్యనారాయణ సంయుక్త ఆధ్వర్యంలో కీ.శే. మంతెన అరుణ స్మారక చదరంగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్షులు గడ్డాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆదివారం ఉదయం 9 గం.ల లోపు అమర్ చంద్ కళ్యాణ మండపంలో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ పోటీలలో విజేతలకు 8 నగదు బహుమతులు మొదటి బహుమతిగా రూ.1000 నుండి మొదలుకొని ఎనిమిదో బహుమతి రూ.200 వరకు అందజేస్తామని,అండర్-9,అండర్-11 క్రీడాకారులకు ప్రత్యేక బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.క్రీడాకారులు చెస్ బోర్డులు, పావులు తామే వెంట తెచ్చుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసారు.క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం సమకూరుస్తామన్నారు.ఇతర వివరాలకు జి.శ్రీనివాస్ సెల్: 9515342207, పడాల నాగరాజు సెల్: 9848676263,సూరజ్ భాను సింగ్ సెల్: 8096659481 లో సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలి

**-పరిశోధనల ద్వారా కాలానుగుణంగా బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజు గౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :** విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని, పరిశోధనల ద్వారా కాలానుగుణంగా బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ లు అన్నారు. శుక్రవారం జగిత్యాల పురాతన హైస్కూల్ లో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-2026, ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024-25 కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి కె. రాము, రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి.రమేష్లతో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల నూతన ఆవిష్కరణలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025 26 కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు, 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినట్లు తెలిపారు. బాల శాస్త్రత్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగిందని, వికసిత భారత్ ప్రధాన అంశంగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ ఆది మానవుని కాలము నుండి నేటితరం వరకు ఎన్నో కొత్త కొత్త ఆవిష్కరణలు కనుగొనబడ్డాయని, వాళ్ళ ద్వారా మనం కొత్త కొత్త పరికరాలు వాడడానికి కారణం శాస్త్రవేత్తల ఆవిష్కరణలేనని అవి మానవాళికి నిరంతరం ఎంతో ఉపయోగమని, పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా ప్రతి బాల శావేత్తలు తయారు చేయాలని తెలిపారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మీరు కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మన దేశాన్ని కూడా మంచి పేరు సమాజానికి కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్ని రంగాల్లో మన దేశం ముందు ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజు గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం మనదేశంలో శాస్త్రవేత్తగా ఆవిష్కరణలు చేయనట్లయితే డిఫెన్స్ లో భారతదేశం ఇతర దేశం మీద ఆధారపడ వలసి వచె ది అని అదే స్థాయిలో మీరు ఆలోచించి వినూత్న ప్రదర్శనలకు బాటలు వేసుకొవాలని ఆకాంక్షించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఇప్పుడున్న టెక్నాలజీ ద్వారా విద్యార్థులు తప్పుదోవ పట్టి ప్రమాదం బారిన పడకుండా సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని సూచించారు. మంచి మానవ సంబంధాలు కూడా పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో మీకు గుర్తింపు ఉన్నప్పుడే మీ తల్లిదండ్రులకు గౌరవం దక్కుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి ఇటువంటి వేదికల ద్వారా ద్వారా అవి ప్రదర్శించేలా చేయాలని అవేంతగానో మానవాళికి ఉపయోగపడతాయని, అమెరికాలో మన భారతీయులు గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్నారని, అలాంటి ప్రతిభ ఉన్న వారిని ఉపాధ్యాయులు ముందుకు తీసుకెళ్తే మనం కూడా చరిత్రలో నిలిచిపోతామని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం మండలంలో రెండవ రోజు 105 నామినేషన్‌లు

**-రాత్రి 7 వరకు కోనసాగిన నామినేషన్ ప్రకియ**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం నవంబర్ (28) :** జగిత్యాల జిల్లా ఇబ్ర హింపట్నం మండలంలో శుక్ర వారం రెండవ రోజు 105 నామినేషన్‌లను వేశారు.ఇబ్రహింపట్నం క్లస్టర్ ఎన్నికల అదికారి చిరమలుకమ్రి మురళి మెహన్,ఇబ్రహింపట్నం ఐకెపి క్లస్టర్ అమ్మపెట్,కేశాపుర్,కోజన్ కోత్తుర్ లఎన్నికల అదికారి ఎనుగంటి నర్సయ్య ,తిమ్మపుర్ క్లస్టర్‌లో యామపుర్, తిమ్మపుర్ తండ,తిమ్మపుర్,గోదుర్ ఎన్నికల అదికారి జంగం గంగనర్సయ్య, వేములకుర్తి బర్డిపుర్ ములరాంపుర్, ఎర్దండి ,వేములకుర్తి క్లస్టర్ ఎన్నికల అదికారి మనుపాటీ బన్న ఎనుగంటి నర్సయ్య,వర్షకోండ క్లస్టర్‌లో కోమటికోండాపుర్, డబ్బ,ఎర్రాపుర్ ,వర్షకోండకు ఎన్నికల అదికారి నాగమణి,వేములకుర్తి క్లస్టర్ పరిదిలో 08 సర్పంచ్‌లకు,12 వార్డులకు ,ఇబ్రహింపట్నం క్లస్టర్ పరిదిలో 01 సర్పంచ్‌కు,వార్డు 03లకు నామినేషన్ లు వేశారు.ఇబ్రహింపట్నం ఐకెపి పరిదిలోని క్లస్టర్‌లో 06 సర్పంచ్‌లకు,06 వార్డులకు,తిమ్మపుర్ క్లస్టర్ పరిదిలో సర్పంచ్ 09,27 వార్డులకు,వర్షకోండ క్లస్టర్ పరిదిలో 09 సర్పంచ్‌లకు,24 మంది వార్డులకు మెత్తం 33 మంది సర్పంచ్ ,72మంది వార్డుల కు నామినేషన్ లను సమర్పించారు.నామినేషన్ ప్రక్రియ రాత్రి 7 గంటల వరకు కొనసాగింది.

# టార్చ్ లైట్ల వెలుగులో పని చేస్తున్న సిబ్బంది

**-తహసీల్దార్ కార్యాలయం లో కరెంట్ కట్**

**-ఫోన్ టార్చ్ లైట్లతో విధులు నిర్వహించిన సిబ్బంది**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :** జగిత్యాల అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఏర్పడగా,విద్యుత్ అంతరాయం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అనూహ్యంగా కార్యాలయంలో కరెంట్ నిలిచిపోవడంతో కార్యాలయంలోని కంప్యూటర్ వ్యవస్థలు పూర్తిగా నిలిచిపోయాయి.దీంతో సిబ్బంది ఒక గంటకుపైగా ఫోన్ టార్చ్ లైట్ సహాయంతోనే పనులను నిర్వహించారు.సర్టిఫికెట్లు,భూమి రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన పలువురు కూడా చీకటి కారణంగా పత్రాలు సర్దుబాటు చేసుకోవడంలో ఇబ్బంది పడ్డారు. మొబైల్ టార్చ్ లైట్లను వెలిగించి పేపర్లు వెతకాల్సిన పరిస్థితి వారికి ఎదురైంది. రోజువారీగా వందలాది మంది తమ పనుల నిమిత్తం వచ్చే ముఖ్య శాఖ కార్యాలయంలో కనీస పవర్ బ్యాకప్ సదుపాయం లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. ఇటువంటి సమస్యలు పునరావృతమవుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్రత్యామ్నాయ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో పోలీసుల విస్తృత తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 28 :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో జిల్లాలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు చెకోపోస్టుల్లో పోలీసులు అప్రమత్తంగా ఉంటూ వాహనాల తనిఖీల అంశాలపై ముమ్మర చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్పీ అశోక్వా కుమార్ ఆదేశాలతో వాహనాల తనిఖీలు చేపడుతున్నామని, గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసారం ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బు తరలింపు, తదితర అంశాలపై దృష్టి పెట్టి వాహనాలను తనిఖీ చేస్తున్నామని వెల్లడించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు చివరి వరకు పోలీసుల తనిఖీలు ఉంటాయని, ప్రజలు సహకరించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు తమ విధులు నిర్వహిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ వివరించారు.ఈ తనిఖీలలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్స్‌లను బైండోవర్

**-స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి**

**-ఎస్ఐ ఆవుల తిరుపతి**



**చురకలు విలేఖరి,వీణవంక నవంబర్ 28 :** స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా శుక్రవారం వీణవంక మండలంలోని సుమారు 30 రౌడీషీటర్స్,బెల్ట్ షాప్ యజమాలను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ..?ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని,పోలింగ్ రోజున ఓటర్లు నిస్సంకోచంగా వచ్చి తమ ఓటు హక్కును ఎవరైనా ఓటర్లను బెదిరించినా ,ప్రలోభాలకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ఎవరైనా మద్యం అమ్మిన కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా

**-సర్పంచ్ ఎన్నికల బరిలో**

**మాజీ మావోయిస్టు నాయకురాలు నేరళ్ల జ్యోతక్క**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 28 :** కొనరావుపేట మండలం శివంగల పల్లె గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం మాజీ మావోయిస్టు నాయకురాలు నేరెళ్ల జ్యోతక్క నామినేషన్ దాఖలు చేశారు. 18 సంవత్సరాలు మావోయిస్టు పార్టీలో పని చేసిన నేరేల్ల జ్యోతక్క గ్రామంలో సేవ చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో శివగలపల్లె సర్పంచ్ గా పోటీ చేసేందుకు నామినేషన్ దాఖలు చేశారు.ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామానికి తనవంతుగా ఉద్యమ స్ఫూర్తితో గ్రామాన్ని మరింత అభివృద్ధిని చేస్తానని ఆమే విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

# రాష్టస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక




**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 28 :** 69వ ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-17 క్రికెట్ పోటీలకు జాగిత్యాల పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని డి. వేణ్యా పటేల్ ఎంపికైంది. జగిత్యాలలోని వివేకానంద స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభకనబర్చింది. త్వరలో మహబూబ్నగర్లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో వేణ్య కెప్టెన్గా జట్టును నడిపించనుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అరుంధతి, డీస్ రామ్ దాస్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, మైదానంలో ఆడినప్పుడు వారి మానసిక శారీరక అభివృద్ధి మరింత మెరుగవుతుందని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో రాణించేలా ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి బి. రాకేష్, హైస్కూల్ ఇన్చార్జ్ ఎం.ఎ.రఫిక్, ప్రైమరీ ఇన్చార్జ్ కె. హేమలత, పిపి ఇన్చార్జ్ జిసృజన పాల్గొని డి. వేణ్య పాటిల్ ను అభినందించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

**-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**-19 ఏళ్ల వయసులోనే కాంగ్రెస్ కోసం పని చేశా : డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య**
**-బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం : జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 28 :** కోరుట్ల పట్టణ సినారె కళాభవనిలో పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కట్టుబడి పని చేయాలని నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరయ్యారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకురావడంలో సహకరించాలని నాయకులు కార్యకర్తలను కోరారు ఎక్కువ స్థానాలు గెలిస్తే ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు అతను మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు అసత్య ప్రచారంలో నిమగ్నమవుతున్నాయని పేర్కొన్నారు త్వరలోనే ముఖ్యమంత్రి సహాయనిధి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను నియోజకవర్గంలో ఒకే చోట పంపిణీ చేసే విధానాన్ని అమలు చేస్తామని వెల్లడించారు రాబోయేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ 1981 నుంచి కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తున్నాను 19 ఏళ్ల వయసులోనే సర్పంచిగా పనిచేసాను నా 40 ఏళ్ల రాజకీయ ప్రయాణం అంతా కాంగ్రెస్ పార్టీకే అంకితం చేశాను అని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు వంటి నాయకుల సహకారంతో తనకు డిసిసి అధ్యక్ష పదవి లభించిందని తెలిపారు పార్టీ ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని అన్నారు జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసే ప్రభుత్వం అని తెలిపారు రాహుల్ గాంధీ జుడో యాత్రలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు సభల్లో ఆమోదం పొంది గవర్నర్‌కు పంపడం జరిగిందని వివరించారు ప్రతిపక్షాలు సాధ్యం కాని విషయానికి ఎలా మద్దతు ఇచ్చాయని ప్రశ్నించారు.తాజా డిసిసి అధ్యక్షుల్లో 60 శాతం బీసీలకు అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ వారి నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు గెలిచిన గ్రామాలకు పది లక్షల రూపాయలు అందజేస్తామని తెలిపారు స్థానిక సంస్థల్లో అవకాశం రాని వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి యువనేత ఎలేటి మహిపాల్ రెడ్డి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ ఎం.ఏ. నయీమ్, శీలం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి



**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 28 :** ఎండపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ పర్వతాల మల్లన్న స్వామి ఆలయాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న మంత్రి కి దేవస్థాన కమిటీ సభ్యులు, పురోహితులు ఒగ్గు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అడ్లూరి స్వామివారిని దర్శించుకుని ప్రాంత ప్రజల అభివృద్ధి, క్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఆలయానికి కావాల్సిన నిధులను కేటాయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి మొహహమ్మద్ అభి, పొట్లపల్లి సత్యనారాయణ రావు, తోడేటి బాల్డింగ్ గౌడ్, కందికట్ల రాజేశం, మంతెన నర్సయ్య, మంతెన లక్ష్మణ్. దేవి రవీందర్, భూసరపు అశోక్ గౌడ్,నస్పూరి మల్లేష్ రఘు వర్ధన్, ముస్కు రాజేశ్వర్ రెడ్డి, తీపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ప్రశాంత్, నరేష్ ఆలయ కమిటీ సభ్యులు, ఒగ్గు కళాకారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**

**చురకలు విలేఖరి,హైదరాబాద్, నవంబర్, 28 :** గడిచిన పదేళ్లలో ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నమైన పరిస్థితుల నుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ రైతులకు వ్యవసాయం దండగ కాదు.. పండగ చేయాలన్న సంకల్పంతో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోన రాష్ట్ర సర్కార్ టిపిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకంలో సమన్వయం, వ్యూహాత్మక ప్రణాళికలతో రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి తెలిపారు.హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారంనాడు విలేకరులతో శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని విశ్వసించి రైతు రుణమాఫీ, రైతు భరోసా,ఉచిత విద్యుత్ ,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లింపు,రైతు బీమా వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలపై అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగంపై ఒక లక్ష కోట్ల రూపాయలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఖర్చుపెట్టిందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి వెళ్ళిన లక్షల కోట్ల అప్పులు,ఎన్నో చిక్కుముళ్ళు, ఎన్నెన్నో సమస్యలు,అడుగు వేయాలంటే చీకటి పరిస్థితులు ఉన్న రోజుల నుంచి వెలుగు వైపు రాష్ట్ర ప్రభుత్వాన్ని, రైతాంగాన్ని నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.ధరణిని అడ్డం పెట్టుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ముప్పు తిప్పలు పెడితే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చి రైతులకు అండగా నిలబడి గ్రామ సభలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఎప్పుడు లేని విధంగా తొలి ఏడాదిలో 60 వేల ఉద్యోగ నియామకాలు, మహిళల సాధికారత,బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ,సామాజిక న్యాయం వంటి ఎన్నో అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు 20,615 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందనీ టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి అన్నారు.



## రానాపూర్ ముద్దుబిడ్డ ఏ గోలపు మల్లయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 28 :** రానాపూర్ ముద్దుబిడ్డ ఏ గోలపు మల్లయ్య ఏలియాస్ మధు అని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. గత సంవత్సరం ములుగు జిల్లా ఏటూర్ నాగారం చంపక అడవుల్లో ఎన్కౌంటర్లో మరణించిన ఎగవలపు మల్లయ్య ఏలియాస్ మధు మొదటి వర్ధంతిని పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామంలో నిర్వహించారు. ముందుగా ఏ గోలపు మల్లయ్య స్మారక స్థూపాన్ని బంధుమిత్రులు మధ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూటకపు ఎన్కౌంటర్ల పేరా ఎందరో అమాయకులను చంపుతున్నారని కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కాగార్ పేరుతో అమాయక ఆదివాసులను చంపుతున్నారని వెంటనే ఇది ఆపివేయాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా కామ్రేడ్ హుస్సేన్ సింగరేణి కార్మిక ఉద్యమ చరిత్ర భారత విప్లవద్యం ప్రస్తుత పరిస్థితులపై పద్మకుమారి అమరుల కుటుంబ పరిస్థితులపై సావిత్రిదేవి రాజకీయ ఖైదీల స్థితిగతులపై ఎరుకల రాజయ్య విప్లవ ఉద్యమంలో రానాపూర్ చరిత్రపై మాట్లాడారు గుమ్మడి కొమరయ్య బొంకురి లక్ష్మణ్ ముడిమడుగుల మల్లయ్య బంధుమిత్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై మల్లెయ్యకు నివాళులర్పించారు. అలాగే ఏట రవి పాటలతో దద్దరిల్లింది. మల్లయ్య సహచరి కామ్రేడ్ మీనా స్తూపంపై ఎర్రజెండాను ఆవిష్కరించారు. పేదల ప్రజల విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన కామ్రేడ్ మల్లయ్య ను ప్రజలు మర్చిపోరని పేర్కొన్నారు.



# కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులు మంజూరు చేయాలని వినతి

**-టిటిడి ఈవో సానుకూల స్పందన : రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 28 :** కోరుట్లలో నిర్మాణంలో ఉన్న టిటిడి కళ్యాణమండపాన్ని పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు మంజూరు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.విలేకరులతో మాట్లాడిన జువ్వాడి కృష్ణారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివంగత జువ్వాడి రత్నాకర్ రావు దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో కోరుట్ల పట్టణానికి టిటిడి కళ్యాణ మండప నిర్మాణం మంజూరై నిర్మాణం ప్రారంభమైందని గుర్తుచేశారు తదనంతరం టీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మిగిలిన పనులు పూర్తి కాకపోయాయని పేర్కొన్నారు కళ్యాణమండప మిగిలిన పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలంటూ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిఫారసు పత్రాలను టీటీడీ ఈవోకు తనతో కలిసి అందజేసినట్లు తెలిపారు వినతిపత్రం అందజేయగానే ఈవో సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు.

